వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ వెంకటేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్ రమేశ్‌నాయక్

అదును చూసి చోరీ

తల్లీకొడుకు అరెస్ట్.. ఆభరణాలు, నగదు స్వాధీనం

చార్మినార్, జనవరి 3 : నమ్మకంగా నటిస్తూ చోరీకి పాల్పడిన ఓ మహిళతోపాటు ఆమె కుమారుడిని రెయిన్‌బజార్ పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం మీర్‌చౌక్ ఏపీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏపీపీ వెంకటేశ్వరరావు వివరాలను వెల్లడించారు. నాగబౌలి ప్రాంతంలో నివసించే సయ్యద్ మజారుద్దీన్ భార్య గత నెల 27న మృతి చెందగా.. కార్యక్రమాలు చేపట్టడానికి ఈ నెల 1న నల్గొండ జిల్లాకు వెళ్లారు. అయితే.. ఇంటి తాళం చెవిలను.. సమీపంలో ఉండే బంధువులకు ఇచ్చాడు. ప్రతి రోజు బాధితుడి ఇంట్లో భోజనాలు చేయడానికి అదే ప్రాంతానికి చెందిన షేక్ జరీనా వస్తున్నది. ఈ క్రమంలో ఇంట్లో దాచిన బంగారు ఆభరణాలతోపాటు నగదుపై దృష్టి పడింది. వెంటనే క్యాబ్ డ్రైవర్‌గా పనిచేసే కొడుకు షేక్ ఇర్షద్‌కు విషయం చెప్పింది. ఈ నెల 1న అర్ధరాత్రి ఇర్షద్... మజారుద్దీన్ ఇంట్లోకి ప్రవేశించి.. బీరువాలో ఉన్న 16 తులాల బంగారు ఆభరణాలతోపాటు నగదును తస్కరించాడు. 2న యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు దర్యాప్తు చేపట్టి.. షేక్ జరీనాను అదుపులోకి తీసుకుని విచారించగా.. నేరాన్ని అంగీకరించింది. వెంటనే ఆమె కుమారుడిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి ఆభరణాలతోపాటు లక్ష నగదును స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో ఇన్‌స్పెక్టర్ రమేశ్‌నాయక్, అదనపు ఇన్‌స్పెక్టర్ మదన్‌లాల్, ఎస్సై మనోహర్‌ప్రభు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్సైజ్ డైరెక్టర్ హరికిరణ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ హరికిరణ్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, ఎక్సైజ్ ఆఫీస్ టీఎన్‌జీఓ తిరుపతి, అనిల్, రమేశ్, రాజశేఖర్, మోజెస్, క్రాంతి, తదితరులు

– హైదరాబాద్, జనవరి 3 (నమస్తే తెలంగాణ)

కేరళలో అయ్యప్పస్వాముల బస్సు బోల్తా

డ్రైవర్ మృతి.. 8మంది స్వాములకు గాయాలు

సైదాబాద్, జనవరి 3 : పాతబస్తీ మాదన్నపేట నుంచి శబరిమల అయ్యప్పస్వామి దర్శనానికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదానికి గురైంది. కేరళ పంపానదికి 15 కిలోమీటర్ల దూరంలో ఘాట్‌రోడ్‌పై బస్సు బోల్తా పడడంతో డ్రైవర్ మదను రాయన్న అలియాస్ రాజు (52) అక్కడికక్కడే మృతి చెందగా, 8 మంది అయ్యప్ప స్వాములు గాయపడ్డారు. బుధవారం ఉదయం సుమారు ఐదు గంటల ప్రాంతంలో ఈ దుర్ఘటన చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే..

మాదన్నపేట ఉప్పరిగూడకు చెందిన గురుస్వాములు రాంపాల్ యాదవ్, మేకల అభియాదవ్, రామ్ యాదవ్, పెద్ది యాదవ్‌ల ఆధ్వర్యంలో సుమారు 27 మంది స్వాములు గత నెల 29న బస్సులో శబరిమలకు బయలుదేరారు. ఇద్దరు డ్రైవర్లు ఉన్నారు. బుధవారం ఉదయం డ్రైవర్ శివ బస్సు నడుపుతుండగా.. రాజు పడుకున్నాడు. కేరళ పంపానది సమీపంలో 15 కిలోమీటర్ల దూరంలో ఘాట్‌రోడ్డు మలుపులో బస్సు అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో క్యాబిన్‌లో పడుకున్న డ్రైవర్ రాజు ఎగిరి కిందపడి అక్కడికక్కడే మృతి చెందగా 8మంది స్వాములు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. రాజుది యాదాద్రి –భువనగిరి జిల్లా రాయగిరి కమ్మగూడెం. సైదాబాద్ ఏకలవ్యనగర్‌లో అద్దె ఇంట్లో ఉంటున్నాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు, బంధువులు అంత్యక్రియల నిమిత్తం స్వగ్రామానికి తరలించారు.

కేరళలో ప్రమాదానికి గురైన అయ్యప్పస్వాముల బస్సు

నిద్రమత్తుతోనే ప్రమాదం..

బుధవారం ఉదయం సుమారు ఐదు గంటల ప్రాంతంలో డ్రైవర్ శివ బస్సును నిద్రమత్తులో నిర్లక్ష్యంగా నడపడంతోనే ప్రమాదం చోటు చేసుకున్నది. అప్పటి వరకు బస్సును నడిపిన రాజు క్యాబిన్‌లో నిద్రిస్తుండగా, ప్రమాదానికి గురికాగానే బస్సు అద్దాల్లో నుంచి ఎగిరి కిందపడటంతోనే మృతి చెందాడు. బస్సు మూడు భారీ చెట్లపై పడడంతో స్వాములు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాద విషయాన్ని అదే రోడ్డు మార్గంలో ప్రయాణిస్తున్న అయ్యప్పస్వాములు పోలీసులకు సమాచారం అందించడంతో సకాలంలో స్పందించి తగు చర్యలు చేపట్టారు. వెంటనే గాయపడ్డ క్షతగాత్రులను కోటాయం మెడికల్ కాలేజి దవాఖానకు తరలించగా ఒక రోజు చికిత్స పొందారు. గురువారం ఉదయం డిచ్చార్జి అయి.. స్వాములంతా శబరిమలలో అయ్యప్పస్వామిని దర్శించుకుని శుక్రవారం సాయంత్రం మాదన్నపేటకు చేరుకున్నారు.

రాజు (ఫైల్)

ప్రమాదంపై స్పందించిన కేంద్రమంత్రి

కేరళ పంపానది సమీపంలో నగరానికి చెందిన అయ్యప్ప స్వాముల బస్సు ప్రమాదానికి గురైన ఘటన గురించి తెలియగానే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. కోట్టాయం జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి క్షతగ్రాతులకు మెరుగైన వైద్యసేవలను అందించాలని ఆదేశించారు. మరణించిన బస్సు డ్రైవర్ రాజు మృతదేహానికి పోస్టుమార్టం వేగవంతంగా చేయించి ఉచిత అంబులెన్స్‌లో హైదరాబాద్‌కు తరలించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్‌ను ఆదేశించగా.. పంపించారు.

గోదాంలో ఎగిసిపడుతున్న మంటలు

రసాయన గోదాంలో పేలుడు

కుత్బుల్లాపూర్, జనవరి 3 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దూలపల్లి పారిశ్రామికవాడలో అక్రమంగా నిల్వ చేస్తున్న కెమికల్ గోదాంలో ఒక్కసారిగా పేలుడు సంభవించి.. పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఈ సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. స్థానికుల వివరాల ప్రకారం.. దూలపల్లి ఇండస్ట్రీయల్ ఏరియాలోని రిషిక కెమికల్ గోదాంలో నిల్వ ఉన్న కెమికల్ డ్రమ్ములు శుక్రవారం మధ్యాహ్నం ఒక్కసారిగా పేలాయి. దీంతో కెమికల్ డ్రమ్ములకు, ప్లాస్టిక్ వ్యర్థాలకు మంటలు అంటుకుని పెద్ద ఎత్తున ఎగిసిపడ్డాయి. అయితే.. అందులో పనిచేస్తున్న ముగ్గురు కార్మికులు బయటకు రావడంతో ఎలాంటి ప్రాణనష్టం చోటు చేసుకోలేదు. సమాచారం అందుకున్న రెండు ఫైరింజన్లు వచ్చి మంటలు ఆర్పాయి. కాగా.. గోదాంలో అక్రమంగా కెమికల్స్‌ను నిల్వ చేయడం మూలంగానే ఈ ప్రమాదం చోటు చేసుకున్నదని స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేట్ బషీరాబాద్ సీఐ విజయవర్ధన్ తెలిపారు.

పాసింగ్ అవుట్ పరేడ్

శామీర్‌పేట్ మండలం, హకీంపేట్‌లోని నీసా నేషనల్ ఇండస్ట్రీయల్ సెక్యూరిటీ అథారిటీ దీక్షాంత్ పరేడ్ గ్రౌండ్‌లో శిక్షణ పొందిన 31వ బ్యాచ్‌కు చెందిన 1300మంది అగ్నిమాపక కానిస్టేబుళ్లు పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సెంట్రల్ ఇండస్ట్రీయల్ సెక్యూరిటీ(సీఐఎస్ఎఫ్) డైరెక్టర్ జనరల్ రజ్వీందర్‌సింగ్ భట్టి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నీసా డైరెక్టర్ సునిల్ ఇమ్మాన్యుయేల్ నీసాలో 27వారాలపాటు అగ్నిమాపక రక్షణ, 15వారాలు పొందిన భద్రతా శిక్షణ వివరాల నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన కమాండోల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నీసా డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసబాబు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. **- జవహర్‌నగర్, జనవరి 3**

కొండాపూర్‌లోని 8వ పోలీస్ బెటాలియన్ బీటీసీ ప్రిన్సిపాల్, బెటాలియన్ కమాండెంట్ సన్నీ అధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న 507 మంది కానిస్టేబుళ్ల దీక్షాంత్ పరేడ్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ట్రైనింగ్ అభిలాష బిస్త్ కానిస్టేబుళ్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో అడిషినల్ కమాండెంట్ బీవీ రెడ్డి, బీటీసీ వైస్ ప్రిన్సిపాల్ నాగభూషణం, బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. **- కొండాపూర్, జనవరి 3**

బౌన్సర్లు అతి చేయొద్దు

చిక్కడపల్లి,జనవరి 3: సంధ్య థియేటర్ ఘటనలో హీరోకు ఎస్కార్ట్ గా వచ్చిన బౌన్సర్ల దూకుడుకు రేవతి మృతిచెందగా, ఆమె కొడుకు శ్రీ తేజ హాస్పిటల్‌లో చేరడం బాధాకరవిషయమని సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ చైర్మన్ డాక్టర్ డీఎస్ రెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీనగర్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్ రెడ్డి మాట్లాడారు. బైన్సర్లు రక్షణ కోసం ఉండాలే తప్ప.. అతిగా చేయొద్దని సూచించారు.

భవనం పైనుంచి పడి వ్యక్తి మృతి

ఉప్పల్, జనవరి 3 : ప్రమాదవశాత్తు భవనం పైనుంచి కిందపడిన ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. ఎస్సై కోటేశ్వర్‌రావు కథనం ప్రకారం.. ఉప్పల్ శాంతినగర్‌కు చెందిన బాబ్జిగౌడ్(45) రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటారు. భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటున్నారు. ఉదయం టెర్రస్‌లోని నాలుగో ఫ్లోర్‌లో వాకింగ్ చేస్తుండగా.. హైబీపీతో కళ్లు తిరిగి కిందపడి మృతిచెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అల్కాపూర్ టౌన్‌షిప్‌లో కెప్టెన్ ..

మణికొండ, జనవరి 3: మిలట్రీ కెప్టెన్ ప్రమాదవశాత్తు 4వ అంతస్తు నుంచి కిందపడి మృతి చెందాడు. ఈ సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం... అల్కాపూర్ టౌన్‌షిప్‌లో శంకర్‌రాజ్‌కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నాడు. శంకర్‌రాజ్‌కుమార్ ఏఎంసీ సర్వీస్ కింద భారత సాయుధ దళాలలో కెప్టెన్ హోదాలో ఉద్యోగం చేస్తున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా లక్నో నుంచి తన నివాసానికి వచ్చాడు. ఈ నెల 2న మధ్యాహ్నం ఇంటి వద్ద బాల్కానీలో నిలపడి ఉన్నాడు. అయితే ప్రమాదవశాత్తు 4వ అంతస్తు నుంచి కిందపడ్డాడు. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దొంగతనానికి వెళ్లి.. కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 4 : నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో దొంగతనానికి వెళ్లిన గుర్తు తెలియని వ్యక్తి కిందపడి మృతి చెందాడు. ఈ సంఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కేపీహెచ్‌బీ కాలనీ సర్దార్‌పటేల్ నగర్‌లో ఓ ప్లాట్‌లో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఆ భవనంలోని సంపులో వ్యక్తి మృతదేహం కనిపించిందని వాచ్‌మన్ పోలీసులకు సమాచారం అందించాడు. వెంటనే వారు అక్కడికి వెళ్లి పరిశీలించి.. మృతుడి గురించి ఆరా తీసినా అతడికి సంబంధించిన వివరాలు లభ్యం కాలేదని, 25 నుంచి 30 సంవత్సరాల వయస్సు ఉంటుందని, చేతిపై అనిత అనే పేరుతో పచ్చబొట్టు ఉందని పోలీసులు తెలిపారు. నిర్మాణంలో ఉన్న భవనంలో ఐరన్‌రాడ్స్ దొంగతనానికి వచ్చి...4వ అంతస్థు నుంచి ప్రమాదవశాత్తు కిందపడి...మృతిచెందినట్లు ప్రాథమికంగా నిర్ధారించినట్లు తెలిపారు.

భద్రత, ఆస్తుల పరిరక్షణ ఎస్‌సీఆర్‌కు అత్యంత ప్రాధాన్యం

69వ రైల్వే వారోత్సవాల్లో జీఎం అరుణ్‌కుమార్

హైదరాబాద్, జనవరి 3 (నమస్తే తెలంగాణ) : రైల్వే నిర్వహణలో భద్రత, ఆస్తుల పరిరక్షణ, శిక్షణలో నైపుణ్యంతోపాటు అభివృద్ధి పనులు అనేవి దక్షిణ మధ్య రైల్వే జోన్‌కు అత్యంత ప్రాధాన్యత అంశాలని రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సికింద్రాబాద్‌లోని రైల్ కళారంగ్‌లో నిర్వహించిన 69వ ఎస్‌సీఆర్ రైల్వే వారోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లకు జోనల్ ఎఫిషియెన్సీ షీల్డ్‌లను అందచేశారు. అలాగే అధికారులు, సిబ్బందికి వ్యక్తిగతంగా విశిష్ట రైల్ సేవా పురస్కార్ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా రైల్వే జీఎం మాట్లాడుతూ.. రైల్వే అభివృద్ధికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే విధుల్లో అంకితాభావాన్ని, ప్రతిభను కనబరిచినవారిని మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీఆర్ అదనపు జీఎం నీరజ్ అగర్వాల్, సీనియర్ డిప్యూటీ మేనేజర్ వినయన్, ఇతర సీనియర్ రైల్వే అధికారులు పాల్గొన్నారు.

కేబుల్ బ్రిడ్జిపై నుంచి దూకి మహిళ ఆత్మహత్య

కొండాపూర్, జనవరి 3 : దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జిపై నుంచి దూకి ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గుర్తు తెలియని మహిళ (40 –50) గురువారం మధ్యాహ్నం దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జిపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. కాగా.. శుక్రవారం దుర్గంచెరువులో మహిళ మృతదేహాన్ని గుర్తించారు. సదరు మహిళకు సంబంధించిన ఎలాంటి వివరాలు తెలియకపోవడంతో, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎగ్జిబిషన్ గ్రౌండ్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

సాయంత్రం 4 గంటల నుంచి ప్రతీరోజు అమలు

సిటీబ్యూరో, జనవరి 3 (నమస్తే తెలంగాణ): నాంపల్లిలో ఆల్ ఇండియా ఇండస్ట్రీయల్ ఎగ్జిబిషన్ ప్రారంభం కావడంతో వచ్చే నెల 15 వరకు ఎగ్జిబిషన్ గ్రౌండ్ పరిసర ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటల నుంచి ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎగ్జిబిషన్‌కు వచ్చే వారు ఆర్టీసీ, మెట్రో రైలు సర్వీస్‌లను వాడుకోవాలని, రాత్రి 11.30 గంటల వరకు, వారంతం, సెలవు రోజుల్లో 12 గంటల వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎగ్జిబిషన్‌కు వచ్చే వారు రోడ్లు క్రాష్ చేయవద్దని, ఇది ప్రమాదాలకు దారితీసే అవకాశాలుంటాయని, గాంధీభవన్ వద్ద ఉన్న మెట్రో బ్రిడ్జిని వాడుకొని రోడ్డు క్రాస్ చేయాలని సూచించారు.

ట్రాఫిక్ మళ్లింపు

- ఆర్టీసీ, ప్రైవేట్ బస్సులతో పాటు ఇతర భారీ వాహనాలు సిద్ధ అంబర్ బజార్, జాంబాగ్ నుంచి నాంపల్లి వైపు వెళ్లే వాహనాలు ఎంజే మార్కెట్ నుంచి అబిడ్స్ జంక్షన్ వైపు వెళ్లాలి. బషీర్‌బాగ్, ఏఆర్ పెట్రోల్ బంక్ వైపు నుంచి నాంపల్లి వైపు వచ్చే వాహనాలు బీజేఆర్ విగ్రహం నుంచి అబిడ్స్ వైపు వెళ్లాలి.
- బేగంబజార్ ఛత్రివైపు, మాలకుంట వైపు వెళ్లే భారీ, మధ్యతర వాహనాలు అలస్క జంక్షన్ నుంచి దారుసలాం, ఎక్‌మినార్ మీదుగా నాంపల్లి వైపు వెళ్లాలి. దారుసలాం(గోషామహల్ రోడ్డు) నుంచి అఫ్జల్‌గంజ్, అబిడ్స్ వైపు వెళ్లే వాహనాలు అలస్క జంక్షన్ నుంచి బేగంబజార్, సిటీ కాలేజ్, నయాపూల్ వైపు నుంచి వెళ్లాలి.
- మూసాబౌలి, బహదూర్‌పుర వైపు నుంచి నాంపల్లి వైపు వెళ్లే వాహనాలు సిటీ కాలేజీ, నయాపూల్, ఎంజేమార్కెట్ వైపు వెళ్లాలి.
- ఎంజే మార్కెట్ వైపు నుంచి గాంధీభవన్, నాంపల్లి వైపు వెళ్లే వాహనదారులు సాయంత్రం 4 నుంచి రాత్రి 12 గంటల వరకు ప్రత్యామ్నాయ రూట్లలో వెళ్లి తమ గమ్యస్థానానికి చేరుకోవాలి.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కుత్బుల్లాపూర్, జనవరి 3 : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం...కొంపల్లి జయభేరి ప్రాంతంలోని రుద్ర బృందావన్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న విశ్వనాథ్(శ్రావణ్‌కుమార్(40) హెచ్‌ఏఎల్ బాలానగర్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. శుక్రవారం ఉదయం బైక్‌పై ఉద్యోగానికి బయలుదేరాడు. జీడిమెట్ల విలేజ్ బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూం సమీపంలోకి రాగానే.. వెనకాల నుంచి గుర్తు తెలియని ఇన్నోవా కారు వచ్చి ఢీకొట్టింది. దీంతో బైక్‌పై నుంచి విశ్వనాథ్(శ్రావణ్‌కుమార్ కిందపడడంతో.. అదే సమయంలో వేగంగా వచ్చిన డీసీఎం అతనిపైనుంచి వెళ్లింది. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విశ్వనాథ్(శ్రావణ్‌కుమార్(ఫైల్)

ఎల్బీ స్టేడియం గేటు వద్ద గుర్తు తెలియని వ్యక్తి ..

ఖైరతాబాద్, జనవరి 3 : రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. సైఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీ స్టేడియం గేటు వద్ద వాహనం ఢీకొని ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, 108 అంబులెన్స్‌ను పిలిపించారు. సదరు వ్యక్తిని పరిశీలించిన సిబ్బంది అప్పటికే మృతిచెందినట్లు గుర్తించారు. అనంతరం పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రచురణకర్తలపై దాడి హేయమైన చర్య

మతోన్మాదుల దాడులను సమూహంగా ఎదుర్కొవాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ఖైరతాబాద్, జనవరి 3: అభ్యుదయ ప్రచురణకర్తలు, సంపాదకులు, రచయితలపై మతోన్మాదుల దాడి హేయమైన చర్య అని వక్తలు అభిప్రాయపడ్డారు. సమూహం సెక్యూలర్ రైటర్స్ ఫోరం, తెలంగాణ ఫర్ పీస్ అండ్ యూనిటీ సంయుక్తాధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో రచయిత, సంపాదకులు, ప్రచురణ కర్తలపై జరిగిన దాడిని ఖండించారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బుక్‌ఫెయిర్‌లో ప్రచురణకర్త, రచయితలపై జరిగిన దాడి రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తున్న శక్తుల పనేనన్నారు. తెలంగాణ మీడియా అకాడమి మాజీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ.. సంఘ్ పరివార్ పవర్ పాలిటిక్స్‌లో భాగంగా ఇలాంటివి చేస్తున్నట్లు కనిపిస్తుందన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. గతంలో వరంగల్‌లో సమూహ సంస్థ సమావేశం జరుగుతున్న క్రమంలో మతోన్మాద దాడులు జరిగాయని, ఓ వైపు దాడిచేసి మరో వైపు కేసులు కూడా పెట్టారని గుర్తు చేశారు. కవి నందిని సిధారెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి దాడులు గత 50 సంవత్సరాల నుంచి జరుగుతున్నాయని, నేడు అవి శృతిమించామని అన్నారు. పీపోడబ్ల్యూ నాయకురాలు సంధ్య మాట్లాడుతూ.. అభ్యుదయ రచయితలు, ప్రచురణ కర్తలు, సంపాదకులపై దాడులు పెరిగిపోతున్నాయని, ఇది కుట్ర పూరితంగా జరిగిందన్నారు. ఈ సమావేశంలో సీనియర్ సంపాదకులు కె.శ్రీనివాస్, కవి, రచయిత శివా రెడ్డి, సామాజిక కార్యకర్త సరా మ్యాథూస్, జనంసాక్షి ఎడిటర్ రహమాన్, రచయిత్రులు శివ లక్ష్మి, కొండవీటి సత్యవతి, ప్రజాస్వామ్య రచయిత వేదిక ప్రతినిధి తిరునగిరి దేవకి దేవి, ఉమెన్ అండ్ ట్రాన్స్‌జెండర్ జేఏసీ ప్రతినిధి ఉషా, డీటీఎఫ్ నాయకులు సోమయ్యపాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

పార్కింగ్ చేయవద్దన్నందుకు దాడి.. నలుగురి అరెస్ట్

బంజారాహిల్స్, జనవరి 3: తమ ఇంటిముందు వాహనాలు ఎందుకు పార్క్ చేస్తున్నారంటూ ప్రశ్నించిన వ్యక్తిపై దాడికి పాల్పడిన ఘటనలో నలుగురు వ్యక్తులను బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్‌కు చెందిన దశరథ్ దాస్ మోంగురే, దుర్గేశ్ ధృవే, శివప్రసాద్ శర్మ, ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన రాజ్‌కుమార్ పటేల్‌లు బంజారాహిల్స్ రోడ్ నం.12 ఎన్‌బీటీనగర్‌లో శ్రీశైలం అనే సివిల్ కాంట్రాక్టర్ ఇంట్లో నివాసం ఉంటున్నారు. తమ సైట్‌కు చెందిన వాహనాలను అప్పుడప్పుడూ తీసుకువచ్చి ఎక్కడ పడితే అక్కడ పార్క్ చేస్తుంటారు. ఈ క్రమంలో స్థానికంగా ఉంటున్న పోలుకొండ రాజు అనే వ్యక్తి ఇంటిముందు ఈనెల 1న వాహనాలను పార్క్ చేశారు. దీంతో తమ ఇంటి ముందు వాహనాలను పార్క్ చేస్తే ఎలా అంటూ రాజు వారిని ప్రశ్నించారు. అప్పటికే మద్యం తాగి ఉన్న దుర్గేశ్ ధృవే, దశరథ్, తదితరులు రాజుపై దాడికి పాల్పడ్డారు. చేతి కడెంతో తలపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన రాజు అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. దీంతో స్థానికులు అతడిని ఆస్పత్రిలో చేర్చారు. అతడి బైక్‌ను కూడా ధ్వంసం చేశారు. ఈ మేరకు బాధితుడి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు నిందితులపై కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న నలుగురు నిందితులను శుక్రవారం సాయంత్రం పోలీసులు అరెస్ట్ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-326609

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326616

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990. NT-326901

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 25/01–కర్ణాటక; 18/02–కాశీ; 14/03–ముక్తినాథ్; 04/05–చార్‌ధామ్, 07/05–దో ధామ్, సరస్వతి పుష్కరాలు @ 9676637578, 9908844377. NT-326634

BUSINESS OFFER

★Wanted Investors for My Client: 1 Lakh to 1 Crore. Contact: A.M.Suree Goud. Legally, Safe, Secure & Dynamic Investment. Advisor, Advocate, Arbitrator & Legal Advisor. 9391665516, 8106826332. NT-337722

PLOT FOR SALE

★Bhongiri Yellamma Temple Opp. HMDA Villa Plots & Ghatkesar Two HMDA Villas "Low Cost". Cont: 9121830146, 9154270146. NT-326617

★Farm Plots for Sale: 3000 Per Sq.Yard, Near 400 Acres Govt. Sez, Kalwakurthy, Srisailam Highway. Ph: 7981200477. NT-326920

★శ్రీ బాలాజీ రెసిడెన్సీ @ కేశంపేట, షాద్‌నగర్ DTCP & RERA Aprvd. లేఔట్ Plots గజం @ 10,666/– (పండుగ ఆఫర్: నెలకు 20 వేల EMIతో 50 నెలలు). 9949695027. NT-326927

PLOT FOR SALE

★JB's INFRA PROJECTS offering Highway Facing HMDA, DTCP Plots Kongarakalan, Ibrahimpatnam, Mall, Choutuppal. Bank Loan avilable. Call for more details: 9985247475. NT-338993

★Hyd. హయత్